# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



యేసు మరియు
ఆయన శిష్యులు
ఒక పడవలో
ప్రయాణించుచుండ
గా అకస్మాత్తుగా
సముద్రములో
తుఫాను రేగింది.



అలలు

బలముగా

పడవను

కొట్టినందున

అది

మునిగిపోసాగింది.

అలల నీటితో నింపబడిన పడవను చూచి శిష్యులు భయపడి కేకలు వేశారు. యేసు పడవ క్రింది భాగంలో ...



... నిద్రించుచుండగా వారు భయంతో ప్రభువా, నశించిపోవుచున్నాము, మమ్ములను రక్షించుమని



చెప్పి ఆయనను లేపారు.

"అల్ప విశ్వాసులారా, మీరెందుకు
భయపడుతున్నారని" యేసు వారిని గద్దించాడు.
అప్పుడు ఆయన ఆజ్ఞ యియ్యగా గాలియు
సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి.



ఆయన రేగుచున్న అలలను తుఫానును గద్దింపగా అవి లోబడ్డాయి.



గాలియు, సముద్రమును మిక్కిలి నిమ్మళముగా అయ్యాయి. అందుకు శిష్యులు ఆశ్చర్యపడి– ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొన్నారు.



కొన్నిదినముల తరువాత యేసు
ప్రజలకు బోధించుచుండగా
అయిదువేలమంది ఆయనను
వెంబడించారు.





దేవుని శక్తి చేత ఆయన ఒక చిన్నపిల్లవాని దగ్గర ఉన్న అయిదు రొట్టెలు, రెండు చేపలతో అయిదు వేలమందికి ఆహారాన్ని పెట్టాడు. సాయంత్రమైనప్పుడు యేసు వారందరిని పంపించి వేశాడు.

తనకంటె ముందుగా అద్దరిని దాటవలెనని శిష్యులను దోనె ఎక్కించి పంపివేశాడు.





ఆయన అందరిని
పంపివేసిన
తరువాత
కొండమీదకు
పోయి
ప్రార్థించుచూ
ఒంటరిగా
గడిపాడు.




శిష్యులు ప్రయాణము
చేయుచున్న దోనెకు
గాలి ఎదురైనందున
ఆ దోనె అలలచేత
కొట్టబడింది, ...


... వారు ఎంత
ప్రయత్నించినసూ
అవతలి దరికి
చేరుకోలేకపోయారు.



ఏంచేయాలో
శిష్యులకు
అర్ధంకాలేదు. వారు
భయపడ్డారు.



ఇంచుమించు
ఉదయం మూడు
నుండి ఆరు గంటల
లోపల సమయంలో
ఒక పెద్ద రూపము
సముద్రములో
నీటిమీద ...



... నడుచుకుంటూ
తమ యొద్దకు
రావడం చూసి అది
భూతమనుకొని
భయంతో కేకలు
వేశారు.



అప్పుడు
యేసు నీటిపై
నడుచుకుంటూ
వారి యొద్దకు
వచ్చాడు.

యేసు వారితో-
"ధైర్యము తెచ్చుకొనుడి;
నేనే, భయపడకుడని"
చెప్పాడు. అప్పుడు
పేతురు యేసుతో-
ప్రభువా, నీవే అయితే
నీళ్లమీద నడిచి
నీయొద్దకు వచ్చుటకు
నాకు సెలవిమ్మని
అడిగాడు.



యేసు
రమ్మనగానే
పేతురు దోనె
దిగి నీళ్లమీద
నడిచాడు.





కాని గాలిని
చూచి భయపడి
మునిగిపోసాగాడు.
అప్పుడు అతడు
కేకలు వేసి
"ప్రభువా, నన్ను
రక్షించుమని"
వేడుకొన్నాడు.

వెంటనే యేసు చెయ్యి చాపి
పేతురును పట్టుకొని-అల్పవిశ్వాసీ,
ఎందుకు సందేహించితివని అతనిని
అడిగాడు. వారు దోనె ఎక్కినప్పుడు
గాలి అణిగింది.





అంతట దోనెలో
ఉన్నవారందరు వచ్చి-
"నీవు నిజముగా దేవుని
కుమారుడవని" చెప్పి
ఆయనకు మ్రొక్కారు.

# సముద్రములో రేగిన తుఫానును యేసు నిమ్మళపరచుట

ఈ కథను మనము బైబిలులో

మత్తయి 8, మత్తయి 14, మార్కు 4, లూకా 8 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16